W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

29-10-2025





04

## మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది

భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.



# వర్ధిల్లు వెయ్యేళ్లు జీవించు నూరేళ్లు!

## ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు

- బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
- వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్

05

వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు ... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పలవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

ఖమ్మం/ కూసుమంచి, మహా

### నియోజకవర్గ వ్యాప్తంగా పొంగులేటి వేడుకలు

అశ్వారావుపేట మహా

04




ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ప్రత్యేక పూజలు

### ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు..

ముసుగూరు, మహా

03



ఎమ్మెల్యే పాయం నేతృత్వంలో రోగులకు బ్రెడ్, పండ్ల పంపిణీ..

02
FOLLOW: @ANNTELUGU
29-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు నవంబర్ 27 వరకు పొడిగింపు

**ఖమ్మం సిటీ, మహా:** డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు నవంబర్ 27 వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శంకర్ మంగళవారం తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నందు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ 2 సంవత్సరాల వ్యవధి గల కోర్సులలో 30 చొప్పున సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హులైన విద్యార్థులలో మొదటి ప్రాధాన్యత బైపిసి విద్యార్థులకు ఉంటుందని, తర్వాత ఎంపిసి, ఇతర విద్యార్థులకు తదుపరి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. అభ్యర్థులు ముందుగా https://tspmb.telangana.gov.in నందు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం ప్రింట్ తీసుకొని అవసరమైన ధృవపత్రాలతో కలిపి నవంబర్ 27 సాయంత్రం ఐదు గంటల లోపు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం https://gmc.khammam.org వైబ్ సైట్ పరిశీలించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# అక్టోబర్ 30న ఎన్రోల్మెంట్ డ్రైవ్

**ఖమ్మం, మహా:** జర్మనీ దేశంలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాల కోసం ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లో ఐటిఐ పూర్తి చేసి, రెండు సంవత్సరాల అనుభవం ఉన్న 19 నుండి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈనెల 30న ఉదయం 10.00 గంటలకు ఖమ్మం టేకులపల్లి ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ లోని మోడల్ కెరీర్ సెంటర్ లో టామ్ కామ్ ఆధ్వర్యంలో నిర్వహించు ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వేతనం 2 లక్షల 60 వేల నుంచి 2 లక్షల 70 వేల రూపాయల వరకు అందుతుందని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి పేర్కొన్నారు.


# ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా ఉద్యానాధికారి





**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల పరిధిలో గల కూసుమంచి, గట్టుసింగారం గ్రామాలలో ఉద్యాన పంటలైన అరటి, డ్రాగన్ ఫ్రూట్, అయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ సందర్శించారు. రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగు వివరాలను తెలుసుకున్నారు. అలాగే సాగు లో మరిన్ని మెలుకువలను వివరించి, ఉద్యాన పంటల ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. అలాగే రైతులకు ఉద్యాన పంటల పట్ల గల ఆసక్తి, సాగు విధానం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భనలో పాలేరు ఉద్యాన అధికారిణి పి. అపర్ణ పాల్గొన్నారు.

# మట్టి మాఫియా రాజ్యం



## అధికారుల నిర్లక్ష్యం, నాయకుల అండతో రాత్రింబగళ్లు మట్టి దందా

### అశ్వారావుపేట మండలంలో బహిరంగంగా కొనసాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు

- అధికారుల మౌనం, రాజకీయ అండతో నిర్భయంగా దందా
- పంట భూములు, రహదారులు దెబ్బతినడంతో ప్రజల్లో ఆగ్రహం

అశ్వారావుపేట, అక్టోబర్ 28, మహా : అశ్వారావుపేట మండల పరిధిలో మట్టి మాఫియా రాజ్యం చెలరేగుతోంది. పేరాయిగూడెం గ్రామ పరిసర ప్రాంతాల నుంచి అశ్వారావుపేట దిశగా రాత్రింబగళ్లు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ తవ్వకాలను అడ్డుకునే ప్రయత్నం అధికారులు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అక్రమ మట్టి తవ్వకాలపై స్థానికులు, రైతులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన రాలేదు. చివరికి ఫోన్ లిఫ్ట్ చేసిన తహసిల్దార్ మట్టి తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదు అని చెప్పినా, తవ్వకాలు మాత్రం ఆగకపోవడం ప్రజల్లో అనుమానాలకు దారితీస్తోంది. గ్రామస్థుల మాటల్లో, ఈ దందా ఒక బడా నాయకుడి అండదండలతోనే సాగుతోంది. అందుకే అధికారులు మౌనం పాటిస్తూ కనీస పర్యవేక్షణ చేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న పేరుతో కొంతమంది కేటుగాళ్లు ఇష్టారాజ్యంగా మట్టి దందా నడుపుతున్నారు. ఇల్లు నిర్మాణం పేరుతో మట్టిని బయటకు అమ్ముకొని లక్షలు గడిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది జగమెరిగిన సత్యమే అయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. మరింత ఆశ్చర్యకరమేమిటంటే, ఈ మట్టి తోలకాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఎవరైనా ప్రశ్నిస్తే, మీ ఇష్టం తోలుకోండి%ా% ఎవరు ఆపినా లేదా కంప్లైంట్ చేసినా నాకు సంబంధం లేదు అని అధికారే చెప్పినట్టు నిర్వాహకులే చెబుతున్నారని గ్రామస్థులు ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి.

### పొలాలు, రహదారులు నాశనం

మట్టి తవ్వకాల వలన చుట్టుపక్కల వ్యవసాయ భూములు సమతుల్యాన్ని కోల్పోతున్నాయి. పొలాలకు వెళ్లే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ట్రాక్టర్ల రాకపోకలతో రోడ్లు బురదమయమై, శబ్ద కాలుష్యంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. లోతైన గుంతలు తవ్వడం వలన వర్షకాలంలో నీరు నిలిచి పశువులు, కాపరులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.

### ఇటీవల మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలే నిజమా?

ఇటీవల మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అధికార పార్టీ నాయకులపై మట్టి, ఇసుక దందాలకు సంబంధించి చేసిన విమర్శలు ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి. సామాన్యులకు ఒక న్యాయం, రాజకీయ అండ ఉన్నవారికి మరొక న్యాయం ు ఇదేం ప్రభుత్వం? అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మౌనం పాటించడం, రాజకీయ అండదండలతో మట్టి మాఫియా బలపడుతుండటమే ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది. ప్రజల జీవనాధారమైన భూములు ఈ దందాలకు బలైపోతున్నాయని వారు వాపోతున్నారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన అధికారులు మౌనం పాటించడం ప్రజల్లో తీవ్రమైన అనుమానాలకు దారితీస్తోంది. ఈ అక్రమ మట్టి దందాకు ఎవరూ అడ్డుకట్ట వేయకపోతే, అశ్వారావుపేట పరిసర ప్రాంతాల పర్యావరణం, వ్యవసాయం, ప్రజల భద్రత తీవ్రమైన ప్రమాదంలో పడుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

## ఎమ్మెల్యే పాయం నేతృత్వంలో పట్టణంలో బైక్ ర్యాలీ.. రోగులకు బ్రెడ్, పండ్ల పంపిణీ







**మణుగూరు, మహా :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మణుగూరులో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రజా భవన్‌లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సురక్ష బస్టాండ్, సినిమా హాల్ సెంటర్, టీడీపి సెంటర్, అశోక్ నగర్ మీదుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఎమ్మెల్యే పాయం బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మంత్రి పొంగులేటి పేదల పక్షపాతి అని, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. పొంగులేటి నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లా అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఆయనకు లభించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు తాళ్లూరి చంద్రశేఖర్ చక్రవర్తి, నాయకులు పిరినాకి నవీన్, శివ సైదులు, కూచిపూడి బాబు, తరుణ్ రెడ్డి, సతీష్, కాటిబైన నాగేశ్వరరావు, గాండ్ల సురేష్, తోట మురళి, కూరపాటి సౌజన్య, సప్పిడి మాధురి, మానస, ఆదిలక్ష్మి, పాల్వంచ సుజాత, రమేష్, మల్లేష్, రాజేష్, బాబు, రమణయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో.. మంత్రి పొంగులేటి



**కొత్తగూడెం రూరల్, మహా:** ఏ పదవి లేకున్నా కాలంలోనే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సేవకుడిగా ప్రజల గుండెల్లో నిలిచారని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మొహమ్మద్ రియాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి ప్రజల అభిమాన్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన ప్రజలకు మరిన్ని సేవలు అందించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ మంగళవారం భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు ఎస్కే చాంద్ పాషా, ఎస్కే సమీర్, ఉపాధ్యక్షులు ఎస్కే బషీర్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**భద్రాద్రి బ్యూరో, మహా:** దివ్యాంగుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లుగా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపులో దివ్యాంగుల వైద్య పరీక్షలు ఆన్‌లైన్ దరఖాస్తుల ఎంట్రీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. దివ్యాంగులు ఆసుపత్రికి వచ్చిన క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను సేవల లభ్యతను నిర్ధారణకు ఉపయోగిస్తున్న పరికరాల పనితీరును కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డులు తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా గుర్తింపు పొందుతాయని ఆయన తెలిపారు.

## నేడు కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ధర్నా



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరంలో పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ఈనెల 29 బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు సిపిఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ తెలిపారు. మంగళవారం పార్టీ టూ టౌన్ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదు అని, కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కూడా నత్తనడకన సాగుతోంది అని ఆరోపించారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదు అని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ పేదలు తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి అని విమర్శించారు. రెండు వేల పెన్షన్ పెంచుతాం అని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో భద్రం



**భద్రాద్రి బ్యూరో, మహా:** జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పల్లెలు పట్టణాలు నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తక్కువ ఎత్తు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరే అవకాశం ఉండటంతో అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు వంతెనలు చెరువులు వాగులు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని పిల్లలు వృద్ధులు అవసరమైతే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల చెట్లు కూలిన ప్రదేశాల్లో ప్రజలు చేరరాదని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వరి పంట కోతలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైతులు రాబోయే రెండు మూడు రోజులపాటు కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు.

## గోవిజ్ఞాన్ రాష్ట్రస్థాయి పరీక్షలు గెలుపొందిన తంగూరి వెన్నెల

**టేకులపల్లి - మహా:** గోవిజ్ఞాన్ రాష్ట్రస్థాయి లో జరిగిన పరీక్షలలో మూడవ బహుమతి గెలుచుకున్న ఇల్లందు నియోజకవర్గ వాసి గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ బాలికల కళాశాల చదువుతున్న తంగూరి వెన్నెల శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గోవిజ్ఞాన్ పరీక్షల సహాయ కోఆర్డినేటర్ గాయత్రి పవర్ డాక్టర్ సతీష్ ఖండేవాల్ ఈకల్ అభియాన్ ఉత్తర తెలంగాణ సంబాంగ్ సమితి వైస్ ప్రెసిడెంట్ గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ చైర్మన్ బోడ పునియా నాయక్ సందర్భంగా మాట్లాడుతూ కుమారి వెన్నెల రాష్ట్ర వైదిక మీద కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బండి సంజయ్లు చేతుల మీదుగా బహుమతి ఎందుకు కోవడం గర్వంగా ఉందని తన ఆపారమైన ఉందని గోవిజ్ఞాన్ పట్ల అనుకున్న విజ్ఞానాన్ని పంచుకునే ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.



## ఆన్లైన్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, మహా:** ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాలను (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.పోలీసులు వినియోగించే ఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిలాలు శ్రమించే తీరు, పనివిధానం, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.

## రైతు సంక్షేమంలో విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం

**భద్రాద్రి బ్యూరో, మహా:** రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. మంగళవారం ఆయన కొత్తగూడెంలోని కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కేంద్రంలో చేపడుతున్న నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులు భూసార పరీక్షా కేంద్రం కార్యకలాపాలు సమగ్ర వ్యవసాయ నమూనా యూనిట్లను సమీక్షించారు. కేంద్రంలోని పరిశోధన, శిక్షణా కార్యక్రమాలు, రైతు అవగాహన కార్యక్రమాలపై శాస్త్రవేత్తలతో చర్చించి రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి.భరత్ జిల్లా వ్యాప్తంగా రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకత, పంటల విస్తరణ కార్యక్రమాలు వివిధ ప్రభుత్వ పథకాల అనుసంధానం శిక్షణా కార్యక్రమాలపై కలెక్టర్ కి సమగ్రంగా వివరించారు. అనంతరం గిరిజన ఉపాధి పథకం కింద కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కారులో చెలరేగిన మంటలు..

# కారు దగ్ధం



**దమ్మపేట, మహా:** ఉన్నట్లుండి ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగడంతో చుట్టుప్రక్కల జనావాసాల మద్య ఉన్న ప్రజలు బెంబేలెత్తారు. అసలేంజరిగిందని ఆరా తీసుకునే లోగానే జరగరాని ఘోరం నిమిషాల వ్యవధిలో జరిగిపోయింది. ఇంతకీ ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. దమ్మపేట పట్టణ కేంద్రంలో మంగళవారం మద్యాహ్న సమయంలో షుమారుగా 12. గం.ల ప్రాంతం స్థానిక బాలాజీ థియేటర్ సమీపంలో ఉన్న నల్లబోతుల మహేష్ బంధువుల ఇంటి దగ్గర ఘటన జరిగింది. స్థానికుల సమాచారం మేరకు గట్టుగూడెంలో నల్లబోతుల నాగరాజు అనే వ్యక్తి ప్రభుత్వ ఉపాద్యాయ వృత్తిలో ఉంటారు. వారి కుమారుడైన మహేష్ టాటా పంచ్ కారులో పచారీ సరుకులు ,కూరగాయలు తో తమ బంధువుల ఇంటికి వచ్చి కార్ పార్కింగ్ చేసి ఇంట్లోకి వెళ్ళాడు.కొద్ది సేపటికి కారు ఇంజన్ నుండి పొగలు వ్యాపించడం మహేష్ గమనించాడు. పరద్యానంతో ఇక్కడ కాదులే అనుకొని ,తేరుకొని చూసే సరికి కారుకు మంటలు అంటుకున్నాయి. దగ్గరలో ఉన్న పంపు వాటర్ ద్వారా మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. వెంటనే ఫైర్ ఇంజన్ కు సమాచారం అందోంచగా ప్రమాద ఘటనా స్థలానికి చేరుకునే లోపుగానే పూర్తిగా కారు మంటల్లో దహనం అయ్యింది. కారులో షార్ట్ సర్క్యూరీట్ కారణంగానే మంటలు వ్యాపించి ఉండవచ్చుననే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.డిశంబర్ నెలలో కార్ కొనుగోలు చేసి కనీసం సంవత్సరం రాకుండా నే మంటల్లో కాలిపోవడంపై కార్ యజమాని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఎటువంటి ప్రాణాపాయం లేనందున సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



**సత్తుపల్లి,మహా:** పట్టణ పరిధిలోని ఆర్.టి.సి డిపో ఆవరణలో అగ్నిమాపక సిబ్బంది రోడ్డు రవాణా సంస్థ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఆకస్మిక సంభవించే అగ్ని ప్రమాదాలపై పాటించవలసిన జాగ్రత్తలు, మంటలు చెలరేగినప్పుడు వాటిని అదుపులోకి తీసుకొచ్చే పరికరాలు,వాటి ఉపయోగాలు,అగ్ని ప్రమాదంలో గాయపడిన వారికి చేయవలసిన ప్రథమ చికిత్స గురించి బస్ డ్రైవర్,కండక్టర్లకు అగ్నిమాపక అదనపు అధికారి వై. వెంకటేశ్వరరావు తర్ఫీదు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆర్.టి.సి డిపో మేనేజర్ ఊటుకూరి.సుజాత మాట్లాడుతూ అప్రమత్తతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని,అగ్ని ప్రమాద కారకాలకు ఆర్.టి.సి బస్సుల్లో ప్రవేశం లేదని,ఈ విషయంపై కండక్టర్,డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.అత్యవసర సమయంలో సమయంలో 101 అగ్నిమాపక సిబ్బంది టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించి ప్రమాదాన్ని నియంత్రించవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి.విజయ శ్రీ , ఎం.ఎఫ్ సిలివేరు.సాహితి, కార్యాలయ,కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**జూలూరుపాడు, మహా:** రాష్ట్ర గృహ, రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ జిల్లా నాయకుడు లేళ్ళ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది

## 27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం

### మధిర పట్టణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం



**మందిర,మహా:** భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు. మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా), వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు. భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని అంగన్వాడి బాత్రూమ్స్ నిర్మాణాలు

**జూలూరుపాడు, మహా:** మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం ఒక్కో దానికి 51,000 వేల రూపాయలు నిధులు కేటాయించి మొత్తం 16 బాత్రూమ్స్ ను మంజూరీ చేయడం జరిగింది. ఈ మొత్తం నిర్మాణాలను సంబంధిత శాఖ మండలానికి చెందిన ఒక ప్రైవేటు వ్యక్తికి అప్పగించారు. అయితే బాత్రూం నిర్మాణాలను నిబంధనలకు విరుద్ధంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తూతూ మంత్రంగా చేపడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం పడమట నర్సాపురం కాలనీ లోని అంగన్వాడీ కేంద్రం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు కేవలం ఒక్క పూటలో నిర్మించిన బాత్రూమ్ ని చూసి అవాక్కయ్యారు. దగ్గరకెళ్ళి పరీక్షించగా భూమిపైనే బేస్ మెట్ కట్టి, దాని పైనే వంకర టింకర గోడ కట్టి, సరైన మోతాదులో సిమెంట్ వాడకపోవడం వలన పట్టుకుంటే కట్టడం మొత్తం ఊగిపోతూ, ఏ బిల్లను పట్టుకున్న ఉత్తగా పేర్చినట్లు ఊడి వస్తుందని



తెలిపారు. ఈ కట్టడంపై పొరపాటున కోతులు దూకిన మొత్తం కూలిపోయే ప్రమాదం ఉందని వాపోయారు. ఇలాంటి నిర్మాణాల వల్ల విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉన్నట్లేనని వారన్నారు. ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టే అప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షణ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రస్తుతం మండలంలో జరుగుతున్న బాత్రూమ్స్ నిర్మాణాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

### పంచాయతీ రాజ్ శాఖ ఏఈ వివరణ...

ఈ విషయంపై మండల పంచాయతీ రాజ్ శాఖ ఏఈ కార్తీక్ రెడ్డి ని వివరణ కోరగా బాత్రూమ్స్ నిర్మాణాలన్నీ నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని తెలిపారు. నర్సాపురం బాత్రూం కట్టి రెండు రోజులు కూడా కాలేదని, దానివలన గట్టిపడక ఊగుతుందని ఆయన తెలిపారు. నిర్మాణం పూర్తయి రంగులు అద్దిన తరువాత బాగుంటుందని ఏఈ కార్తీక్ రెడ్డి వివరణ ఇచ్చారు.

FOLLOW: @ANNTELUGU
29-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు





**ఖమ్మం/ కూసుమంచి, మహా:** వర్ధిల్లు వెయ్యేళ్లు ..... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు ... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్ లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. కాల్వొడ్డులో అన్న క్యాంటీన్ లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచాలను కాల్చారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## వరిపోలాలను పరిశీలించిన అగ్రికల్చర్ ఏఓ వాణి

కూసుమంచి, మహా: కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులెవరు పంట కోతలు చేపట్టరాదని , పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని సూచించారు.వరి కోతలు మొదలవుతున్నందున కోతల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ మరియు రైతులు పాల్గొన్నారు.





## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**దమ్మపేట, మహా :** రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ ,సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిపారు. గండుగులపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కాంగ్రెస్ అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖా మంత్రి గా పొంగులేటి ఉన్నందునే నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లను సాధించుకోగలుగుతున్నామన్నారు. అంతేగాక నిర్మించిన ఇండ్లకు సకాలంలో బిల్లులు కూడా అందిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని నాచారం ,నాగుపల్లి ,పట్వారిగూడెం ,ముష్టిబండ ,గట్టుగూడెం,దమ్మపేట తదితర ప్రాంతాలలో కేక్ కటింగ్ లు చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీనివాసరెడ్డి వేడుకలు



**నేలకొండపల్లి, మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ యార్డ్ నుంచి మండల కేంద్రంలో ప్రధాన సెంటర్ లలో ర్యాలీ చేపట్టారు. అనంతరం పొట్టిశ్రీరాముల సెంటర్ లో కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. మండలం లోని వివిధ గ్రామాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, భద్రయ్య. జెర్రిపోతుల అంజిని, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గోబ్రియా, కడియాల నరేష్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యానారాయణ, గుండా బ్రహ్మం, మైశా శంకర్, సుభద్ర, తేజావత్ కోటేశ్వరరావు, భూక్య నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు



**దమ్మపేట, మహా:** రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని యసై.సాయికిషోర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన చేశారు. మందలపల్లి సమీపంలో వాహన తనిఖీ చేస్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఆరుగురు వ్యక్తులను స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. నేరం రుజువు కాబడినందున న్యాయమూర్తి భవాని ఆరుగురు వ్యక్తులకు రెండురోజుల పాటు సాధారణ జైలు శిక్ష ,ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు జరిమానా విదించడం జరిగింది. ఎటువంటి సమయంలో నైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు కఠినంగా తీసుకోబడతాయని హెచ్చరించారు.

## కపాస్ కిసాన్ ఆప్‌పై అవగాహన కల్పించిన అధికారులు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ మంగళవారం రైతులకు కపాస్ కిసాన్ ఆప్ గురించి అవగాహన కల్పించారు. రైతులు పత్తి అమ్మడానికి స్లాట్ ఏ విధంగా బుక్ చేసుకోవాలి, ఫోన్ నెంబర్ అప్డేషన్ మొదలగు వాటి గురించి రైతులకు వివరించారు. సీసీఐ కేంద్రాలలో ప్రత్తి అమ్మదలచిన రైతులు ముందుగానే ఏఈఓ ల వద్ద తేమశాతం పరీక్షించుకొని వెళ్లాలని, తేమ శాతం ఎనిమిది నుండి 12% లోపల ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణాధికారులు వంశీ, నవీన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలి



**నేలకొండపల్లి, మహా:** సీజనల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం. భవిత కేంద్రాలను మంగళవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు. అంగన్వాడీ టీచర్ల కు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....వర్షాల నేపధ్యంలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా పంచాయతీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్యం పట్ల ఎప్పటికప్పుడు తగిన "చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌష్టికాహారం ను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వద్దు

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు... భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి బ్యూరో, మహా:** కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు అని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పరిశీలనలో వేగం పెంచాలి



**మణుగూరు, మహా:** స్పెషల్ ఇన్టెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కింద ఓటర్ల జాబితా పరిశీలన పనుల్లో వేగం పెంచాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఆదేశించారు. మంగళవారం ఆయన మణుగూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, 2002 సంవత్సరం ఓటర్ లిస్టుతో 2025 సంవత్సరం ఓటర్ లిస్ట్ను తులనాత్మక పరిశీలన ప్రక్రియ పనులను పరిశీలించారు . ఈ సందర్భంగా పిఓ రాహుల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియోజకవర్గంలోని ఏడు మండలాల తహసీల్దార్లతో సమావేశమై ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా ఖచ్చితంగా తయారు చేయాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను సమగ్రంగా ఒకచోట చేర్చి తుది జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, డిప్యూటీ తహసీల్దార్ రామారావు, ఎలక్షన్ డీటీ అధికారి రాజేశ్వరరావు, సిబ్బంది నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయాలి



**మణుగూరు, మహా:** మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి వినియోగించాలంటూ సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో మంగళవారం బీటీపీఎస్ గేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం బీటీపీఎస్ సిఇ బివ్వన్నకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాస్‌లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. "అంగట్లో అన్నీ ఉన్నా, అల్లుడు నోట్లో శని ఉన్నట్లు కోట్లాది రూపాయల బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధులు వస్తున్నా నిర్వాసిత గ్రామాల్లో సరైన రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు పచ్చని పంటలతో కళకళలాడిన గ్రామాలు నేడు దుమ్ము, ధూళితో నిండిపోయి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, ప్రభుత్వం, అధికారులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు చిడం నాగేశ్వరరావు, వజ్జా శ్యామ్, కాయం తిరుపతమ్మ సంఘీభావం తెలిపారు. ధర్నాలో సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు కురసం రామకృష్ణ, ఇందారపు వెంకట్ నర్సయ్య, అలవాల సమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామం చేగొమ్మలో పర్యటించిన ఖమ్మం ఎంపీ



**కూసుమంచి, మహా:** ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం నాడు తన స్వగ్రామమైన చేగొమ్మకు వెళ్లి.. గ్రామ పెద్దలు, వృద్ధులను పలకరించి..ఊరి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుని.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నేనున్నానంటూ భరోసా నింపారు. సొంతూరి పర్యటనకు వచ్చిన ఎంపీకి గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. " పెద్దాయన ఎలా ఉన్నావ్..? ఆరోగ్యం బాగుంటుందా..?" అంటూ పెద్దలతో మాట్లాడి, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి




మణుగూరు, మహా : రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని, ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన కోరారు. ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ డిగ్రీ, పీజీ విద్యాసంస్థలు మరియు యూనివర్సిటీల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలేజీ యాజమాన్యాలు బకాయిల పేరుతో సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం ఆలస్యం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని పేర్కొన్నారు. గతంలో విద్యార్థి సంఘాలు డిమాండ్ చేయగా, ప్రభుత్వం మొత్తం రూ. 1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను దశలవారీగా విడుదల చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కాలేజీల ఖాతాల్లో జమ కాలేదని ఆయన విమర్శించారు.



## ఘనంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**చింతకాని,మహా:** మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపినారు. మంత్రి జన్మదిన వేడుకలు సందర్భంగా మహిళలకు కిరాణా సరుకులు పంపిణీ చేశారు .కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు అంబటి శాంతయ్య, వంకాయలపాటి శ్రీను ,తన్నీరు చిరంజీవి ,అంబటి బాబు , వంకాయలపాటి రాము ,మంద గోవిం దు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**కారేపల్లి, మహా :** రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో కారేపల్లి బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేశారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీచేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానాన్ని ఇమ్మడి తిరుపతిరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్మషంలేని సేవా భావం గల మంత్రి పొంగులేటి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముఖ్యశాఖలను తనదైన శైలిలో నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు అక్కున చేర్చుకునే మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ ఇమ్మడి రమాదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, నాయకులు డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, బానోత్ రాంమ్మూర్తి, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, మేదరి వీరప్రతాప్, పొలగాని శ్రీనివాస్, ఎండీ.యాకూబ్అలీ, ఆలోత్ ఈశ్వరినందరాజ్, పప్పుల నిర్మల, ఈసాల చాయాదేవి, సట్టు వీరభద్రం, వాంకుడోత్ గోపాల్, దేగల ఉపేందర్, చాగంటి వెంకటేశ్వర్లు, బానోత్ రూప్లా, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరా కొరకు విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణం



**ఖమ్మం , మహా:** విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా అవసరమైన చోట సబ్ స్టేషన్ ల నిర్మాణం చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర నియోజకవర్గంలో పర్యటించి రూ. 2.97 కోట్లతో ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల వద్ద, రూ. 2.97 కోట్లతో మధిర మండలం మడుపల్లి, రూ. 2.5 కోట్లతో బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి, రూ. 2.97 కోట్లతో చిరునోముల, రూ. 3.09 కోట్లతో లక్ష్మీపురంల వద్ద చేపట్టిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ఆధారంగా విద్యుత్ రవాణా, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా నూతన సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. నూతన సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల ఓల్టేజ్ నియంత్రణ సాధ్యమవుతుందని, మెరుగైన పవర్ ఫ్యాక్టర్ సాధిస్తామని అన్నారు. విద్యుత్ సిబ్బందికి కోటీ రూపాయల ప్రమాద బీమా కల్పించామని అన్నారు. 1912 విద్యుత్ అంబులెన్స్ ద్వారా విద్యుత్ సరఫరా సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శానికి ఆదర్శవంతంగా తెలంగాణ విద్యా వ్యవస్థ అభివృద్ధి



**ఖమ్మం, మహా:** దేశానికి ఆదర్శవంతంగా తెలంగాణ విద్యా వ్యవస్థ అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర నియోజకవర్గంలో తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ విద్యా శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య,ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పాఠశాల విద్య సంచాలకులు నవీన్ నికోలస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ జిల్లాలో విద్య పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించేందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మధిర ప్రాంతంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు పర్యటించారని తెలిపారు. దేశంలోనే ఆదర్శవంతంగా విద్యాశాఖను అభివృద్ధి చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, ఐటీఐ లను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా, పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసామని అన్నారు. రాష్ట్రంలో అనేక కోర్సులను ప్రస్తుత పరిశ్రమల అవసరాల మేరకు డిజైన్ చేసి విద్యార్థులకు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో డిగ్రీ కళాశాల లేదా జూనియర్ కళాశాలలో ఒక అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేసి ప్రతిపాదనలను వెంటనే తయారు చేయాలని అధికారులకు సూచించారు. దేశంలో జరిగే అన్ని రకాల పోటీ పరీక్షలకు ఇక్కడి నుంచే విద్యార్థులు సన్నద్ధమయ్యేందుకు వీలుగా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. హైదరాబాద్ నుంచి నిపుణులు చెప్పే పాఠాలు ఇక్కడ విద్యార్థులు వినే లాగా డిజిటల్ లైబ్రరీలను అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ లలో ఏర్పాటు చేయాలని అన్నారు.

# బస్తీ దవాఖానను పరిశీలించిన డీఎంహెచ్ఓ

**ఖమ్మం సిటీ, మహా:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతీ బాయి మంగళవారం టపాలగూడెం బస్తీ దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె దవాఖానలోని పేషంట్ ఓపి రిజిస్టర్లు, ఇమ్యూనైజేషన్ రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్, సిబ్బంది పనితీరు, సేవల నాణ్యత, మందుల పంపిణీ విధానంపై సమీక్ష జరిపారు. ఫార్మసీ, ల్యాబ్ విభాగాలను తనిఖీ చేసి, ప్రజలకు సమయపాలనతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. సిబ్బంది ఎప్పుడూ చురుకుగా ఉండాలని, హాస్పటల్ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని సూచించారు. రిపోర్టులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఆలస్యం లేకుండా పంపించాలని, మందులను సురక్షితంగా భద్రపరచాలని ఆదేశించారు. అనంతరం ఆమె మల్లెమడుగు ఆమ్ సెంటర్‌ను సందర్శించి, మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.



# విప్పలసింగారంలో హెల్త్ క్యాంప్.. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన



**మణుగూరు, మహా:** మణుగూరు మండలంలోని విప్పలసింగారం గుంపులో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. షుగర్, బీపీతో పాటు జ్వర లక్షణాలు ఉన్నవారి నుండి రక్త నమూనాలు సేకరించి, అవసరమైన మందులను అందజేశారు. గ్రామ ప్రజలకు జ్వరాల నివారణ, పరిశుభ్రత పాటించాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. హెల్త్ క్యాంప్‌లో వైద్య సిబ్బంది రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య, ప్రియభారతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్



**కొత్తగూడెం రూరల్, మహా:** ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయమైంది. దీనిలో భాగంగా మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, ఎజిఎం(సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్)జివి మోహన్ రావు కార్పొరేట్ అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మాట్లాడుతూ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# కార్మికుల హక్కులకై ఏఐటీయూసీ రాజీలేని పోరాటం..




**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు ఏరియాలో ఫిట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ మాట్లాడుతూ, 83 సంవత్సరాల పోరాటాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ సింగరేణి గని కార్మికుల గుండె చప్పుడని, ఏఐటియుసి ద్వారా కార్మికులకు అనేక హక్కులు సాధించబడ్డాయని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘంగా గెలిచినప్పటి నుండి యాజమాన్యంతో స్ట్రక్చర్ మీటింగ్‌లలో చర్చలు జరిపి ఈపి ఆపరేటర్ల ప్రమోషన్లు, వివిధ కేటగిరీల ఖాళీల భర్తీ, హాస్పిటల్ సమస్యలు, కంపెనీ క్వార్టర్లు, కార్మిక సంక్షేమ అంశాలపై పలు నిర్ణయాలు తీసుకునేలా ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. మణుగూరు ఏరియాలో ఓసీ టు డిప్ సైట్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని. దీని ద్వారా మణుగూరు ఏరియా మరో 20 సంవత్సరాలు భద్రంగా ఉంటుందన్నారు. బొగ్గు పరిశ్రమ ప్రభుత్వ రంగ సంస్థల చేతుల్లోనే ఉండాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, ఆఫీస్ బేరర్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, సెంట్రల్ కమిటీ మెంబర్ కామ్రేడ్ దాట్ల సందీప్ కుమార్, పిట్ కార్యదర్శి సాయి ప్రకాష్ చారి, సుధాకర్, రవి కోటేశ్వరరావు, వివిఎంఆర్‌రెడ్డి, శంకర్, రంజాన్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట, మహా :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరిగాయి. గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. తరువాత చంద్రుగొండ మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో కలిసి వేడుకలు నిర్వహించారు. సీతాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్వహించిన పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన సెంటర్లో పార్టీ నాయకులతో కలిసి వేడుకలు జరిపారు.

## నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షునిగా కడియాల



**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సీనియర్ నాయకుడు కడియాల సత్యనారాయణ వరుసగా రెండోసారి సేవా సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుజాతనగర్ మండల కేంద్రంలో జరిగిన ప్రత్యేక అధ్యక్ష ఎన్నిక సమావేశంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో ఎన్నిక మంగళవారం జరిగింది. జిల్లాలోని 21 మండలాలకు చెందిన సేవా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సంపూర్ణ మద్దతు తెలపడంతో జిల్లా అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం జరిగినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ మాట్లాడుతూ గత 15 ఏళ్ల కాలానికి పైగా సంఘం అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతగా పనిచేస్తున్నానని అన్నారు. సంఘ సభ్యులను ఐక్యంగా ఉంచడంతోపాటు, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా కూడా బాధ్యతగా పనిచేశానని అన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**తిరుమలాయపాలెం,మహా:** మండల కేంద్రంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకకు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా కొక్కిరేణి స్టేజి వద్దనుండి డీజే పాటలతో కోలాట నృత్యాలతో జై పొంగులేటి జై పొంగులేటి శ్రీనన్న అనే నినాదంతో భారీ జన సంద్రోహంతో ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలో చావా శివరామకృష్ణ సమక్షంలో కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంచారు.

## మరో రోజు దిశ సమావేశం నిర్వహణ



**ఖమ్మం,మహా:** దిశ సమావేశం మరో రోజు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాం రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మం దిరంలో పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన మంగళ వారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖపై గత దిశ సమావేశం లో తీసుకున్న నిర్ణయాల అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరో రోజు దిశ సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఐను సన్మానించిన కాంగ్రెస్ నేత భీముడు నాయక్



**కారేపల్లి, మహా :** సింగరేణి సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నునావత్ .సాగర్ ను కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కారేపల్లిలోని సర్కిల్ కార్యాలయంలో సీఐ సాగర్‌ను కలిసిన నాయకులు ఆయనను సన్మానించారు. మండలంలో శాంతి భద్రతలు, ప్రజాసేవలు, పోలీసులు చేపట్టుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. మండలంలో ఎలాంటి సమస్య వచ్చినా శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా సమన్వయంతో ముందుకు వెళ్తామని సీఐ నాయకులకు వివరించారు. సీఐని కలిసినవారిలో సొసైటీ డైరెక్టర్ హీరోలాల్ , గాంధీ, హర్ష నాయక్ , ప్రముఖ వ్యాపారవేత్త అజ్మీర నరేన్ నాయక్ , సైదులు, రాజేష్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రంతర విద్యుత్ సరఫరా కొరకు విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణం

**ఖమ్మం , మహా:** విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా అవసరమైన చోట సబ్ స్టేషన్ ల నిర్మాణం చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర నియోజకవర్గంలో పర్యటించి రూ. 2.97 కోట్లతో ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల వద్ద, రూ. 2.97 కోట్లతో మధిర మండలం మడుపల్లి, రూ. 2.5 కోట్లతో బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి, రూ. 2.97 కోట్లతో చిరునోముల, రూ. 3.09 కోట్లతో లక్ష్మీపురంల వద్ద చేపట్టిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ఆధారంగా విద్యుత్ రవాణా, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా నూతన సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.

# ఫ్రీడమ్ పార్క్‌కు సుభాష్ చంద్రబోస్ పేరు పెట్టాలి



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయానికి సమీపంలోని ఫ్రీడమ్ పార్క్‌కు అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్ పేరును పెట్టాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పునుగోటి నీరజ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ ఖమ్మం ప్రజా ఉద్యమాల గుమ్మంగా నిలిచిందని, ఈ నేల నుంచి పుట్టిన నాయకుల్లో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ గారి పోరాటం విశేషమని తెలిపారు. ఆయన పేదలు, కార్మికులు, ఆదివాసీల హక్కుల కోసం పోరాడి అమరత్వం పొందారని గుర్తుచేశారు. నగర అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖులకు వీధులు, పార్కులు పేర్లు పెట్టే సాంప్రదాయం కొనసాగుతున్న నేపథ్యంలో, ఫ్రీడమ్ పార్కు రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న పేరును పెట్టి ఆయన త్యాగస్ఫూర్తిని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు సిహెచ్. శిరోమణి, కె. శ్రీనివాస్, ప్రతాప్, శోభ, కంకణాల శ్రీనివాస్, లక్ష్మీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**బూర్గంపాడు మహా:** రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బూర్గం పాడు లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళ వారం కేకులు కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బూర్గంపాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలోగల రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, మాజీ ఎంపీపీ కైపు రోశి రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మాజీ జెడ్పి టిసి బట్టా విజయ గాంధీ, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి,భజన ప్రసాద్, పాషా,ఎస్.కె చోటే, యువ జన కాంగ్రెస్ మండ ల అధ్యక్షులు నిమ్మల హరీష్ యాదవ్ పాల్గొన్నారు.

## నేడు ఇరవెండిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**బూర్గంపాడు మహా:** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో ఈ నెల 29న బూర్గంపాడు మండలం ఇరవెండిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించనున్నామని తాళ్లూరి చారి టబుల్ ట్రస్టు డైరెక్టర్, ఇరవెండి మాజీ ఎంపీటీ సీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ తెలిపారు.అత్యాధునిక వైద్యపరికరాలతో నిపుణులైన వైద్యబృందంతో ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు చేయబడునని ఆయన పేర్కొన్నారు.ఇరవెండి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇరవెండి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాల యం ఆవరణలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.

## ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో మా జోక్యం లేదు



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ యూనియన్ ఎన్నికల్లో తన పేరు చెప్పి కొందరు పోటీదారులు ప్రచారం చేయడాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖండించారు. ఏ యూనియన్ ఎన్నికల్లో తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు జోక్యం చేసుకోలేదని, కార్మిక సంఘాలు ట్రేడర్స్ యూనియన్ ఎన్నికలు పార్టీలకు అతీతంగా సభ్యులకు ఇష్టమొచ్చిన వారిని ఎన్నుకునే ప్రజాస్వామ్యం ఉండాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. నవంబర్ 16 న జరగనున్న ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఎవ్వరికి బహిరంగ మద్దతు తెలపలేదని, కొందరు పోటీదారులు తన పేరుతో ప్రచారం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్యానెల్ ఎన్నికైనా వర్తక వ్యాపార సంస్థలు వ్యాపారులు ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,ఎవ్వరు యూనియన్ లో ఉన్నా అరాచకం బెదిరింపులు లేకుండా ఖమ్మం లో ప్రశాంతంగా వాణిజ్య వ్యాపార కార్యకలాపాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఏ వ్యాపారి కూడా తన పేరుతో ప్రచారం చేసి ఎవ్వరిని ప్రలోభ పెట్టొద్దని అలాంటి వారిని గుర్తించి చర్యలు విషయంలో రాజీ పడేది లేదని మంత్రి తుమ్మల హెచ్చరించారు.

## యస్‌బిఐటి అధ్యాపకురాలు యోజనకు డాక్టరేట్

**ఖమ్మం సిటీ, మహా:** స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ఈ.సి.ఈ. విభాగపు అధ్యాపకురాలు కె. యోజన తమిళనాడు అన్నామలై విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. “డీప్ లెర్నింగ్ బేస్డ్ అప్రోచ్ ఫర్ క్లాసిఫికేషన్ అండ్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ అప్తల్ మిక్ ఇమేజస్” అనే అంశం పై డా? ఎల్. ధిలైరాని పర్యావేక్షణలో తను చేసిన పరిశోధనకు గాను ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం నుండి పట్టాను పొందినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. అధ్యాపకులు నిరంతర విద్యార్థులని, అత్యంత అనుభవం కలిగిన కె. యోజన డాక్టరేట్ పట్టా తమ కళాశాలకు, ఎలక్ట్రానిక్స్ విభాగానికి, విద్యార్థులకు దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు యోజనను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.